Regd. No. H-18.                ఏడిప్రతి 30 పైసలు.                శుక్రవారం 7-5-71

**ఇండ్లప్లాట్లు వేలం**

నెల్లూరు టౌనులో జిల్లాకోర్టు ఎదుట షాపులకు, నివాసమునకు అనుకూలమైన 7 ప్లాట్లు మా ఆఫీసువద్ద మే 16 తేది సాయంత్రం 3 గం. కు వేలం వేయబడును పాటలో పాల్గొన దలచినవారు రు. 1000 లు, డిపాజిట్లు కట్టవలెను.

వివరములకు:

గోల్డన్‌హైడ్ సర్వీస్

(ఫోన్. నెం. 1061.)

జిల్లాకోర్టు ఎదుట, నెల్లూరు 8.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 18

8-5-71 శనివారమునుండి

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

**GRINGO**

గ్రింగో

సినిమాస్కోప్ కలర్ చిత్రం

హైదరాబాదు లేఖ

# సంజీవయ్యకు సాదరమైన స్వాగతం!

దామోదరం సంజీవయ్యగారు చాలా కాలంనుండి– 1962 లో రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని వదలిపెట్టినప్పటినుండి– స్వరాష్ట్రంలో పర్సనాన్ గ్రాటా (ప్రభుత్వానికి ఆమోదయోగ్యంకాని వ్యక్తి) గా వున్నారు. ఆయన మొదటిసారి కాంగ్రెసు అధ్యక్షుడైనప్పుడుకూడా ఇక్కడి అధికార వర్గానికి అనామోదకరంగానే వున్నారు. రాష్ట్రంలో వున్నది కాంగ్రెసు ప్రభుత్వమైనప్పటికీ, కాంగ్రెస్ అధ్యక్షునికి అందవలసిన లాంఛనపూర్వకమైన గౌరవ మర్యాదలు అందలేదు. అయినకూడా అధికార వర్గానికి వ్యతిరేకమైన వర్గాన్ని ప్రోద్బలపరచడానికే రాష్ట్రంలో పర్యటనలు చేస్తూవుండేవారు. రెడ్డిరాజ్య దౌర్జన్యాలనుగూర్చిఆయన, కొత్తరఘురామయ్యగార్లు సంయుక్తంగా ప్రసంగించిన సభల్లో జరిగిన వుపన్యాసాలు ఆంధ్రప్రజలు ఇంకా విస్మరించివుండరు.



పరిస్థితి ఇప్పుడు మారిపోయింది కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు స్వరాష్ట్ర రాజధానిలో ఆయన ప్రప్రథమ సందర్శనం సందర్భంలో సలాంఛనమూ ఆదర పురస్సరమూ ఐన స్వాగత మర్యాదలు జరిగాయి. బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన రాష్ట్రమంత్రులు, ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు తదితర నాయకులు సంజీవయ్యగారికి పూలమాలలతో స్వాగతమిచ్చారు. ఆ రోజున నగరంలో పూలధర పెరిగి సామాన్యులకందుబాటులో లేకుండా పోయాయన్నారు. విందులు డిన్నర్లు ఇచ్చారు. సన్మాన సభలు జరిపించారు. గాంధీభవనంలో ప్రసంగించారు. ఇంతటి మర్యాద కామరాజ్‌గారికి ఆయన వుచ్ఛదశలో వున్నప్పుడుకూడా జరగలేదంటే అతిశయోక్తికాదు.

ఆయనకోసం ఏర్పాటైన కార్యక్రమాన్ని బట్టిచూస్తే, అధికారవర్గాన్ని వినా ఇతర్లను కలుసుకొనడానికి, వారితో తీరికగా

—కొరవ 7 వ పేజీలో

నరసింహులకొండ

**శ్రీ వేదగిరి లక్ష్మినరసింహస్వామివారి**

**బ్రహ్మోత్సవములు**

**4-5-71 నుండి 14-5-71 తేది వరకు జరుగును**

9-5-71 తేది ఆదివారం రాత్రి గరుడసేవ

10-5-71 తేది సోమవారం సాయంత్రం కళ్యాణము

11-5-71 తేది మంగళవారం ఉదయం రథోత్సవము

భక్తులు విచ్చేయ ప్రార్థన.

ఇట్లు బుధజన విధేయులు, ధర్మకర్తలు

**శ్రీ తిక్కవరపు దయాకరరెడ్డి (చేర్మన్)**

శ్రీ అయితా సుబ్బరాయుడుశెట్టి    శ్రీ విన్నా కృష్ణమూర్తి

శ్రీ నన్నవురెడ్డి చంద్రశేఖరరెడ్డి    శ్రీ బి. అంకిరెడ్డి బి. ఏ., బి. ఎల్.

శ్రీ కామిశెట్టి ఆదిశేషయ్యశెట్టి    శ్రీ ఎం. వేణుగోపాల్.

కార్యనిర్వహణాధికారి: సి. చంద్రహాస్ బి. ఎ



నెల్లూరు ట్రంకురోడ్డులో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎదురుగా జరిగిన బస్సు ప్రమాద దృశ్యం

## ప్రమాదం వెంట ప్రమాదం : చావుమీదచావు

# పాపం! ట్రాఫిక్ ఎస్. ఐ. సీతారామరెడ్డి లారీచే కొట్టబడి దుర్మరణం పాలయ్యాడు!

ప్రమాదాలనేవి రవాణాభివృద్ధి, రవాణా వేగము మితిమీరిపోయిన ఈరోజుల్లో సర్వసామాన్యమే అయినా, ఈ వారంలో నెల్లూరుటవును, పరిసరాల్లో జరిగిన



డ్యూటీలో దుర్మరణం

పాలైన ఎస్. ఐ.

ఎం. సీతారామరెడ్డి

నాలుగు ప్రమాదాలు ఘోరమైనవి, దారుణమైనవని చెప్పవలసివుంటుంది. అందులో నెల్లూరు ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టరు, శ్రీ ఎం. సీతారామరెడ్డి డ్యూటీలో ప్రమాదవశాత్తు లారీచే కొట్టబడి విషాదమరణానికి గురికావడం విధివైపరీత్యం! ఈరోజుల్లో బయటకు పోయినమనిషి ఇంటికి తిరిగివచ్చేవరకు నమ్మకంలేదనే మాటకు ఈనాలుగు ప్రమాదాలు సాదృశ్యాలు

ఈ రోజు నెల్లూరు రూరల్ ట్రాఫిక్ ఎస్. ఐ. శ్రీ యం. సీతారామరెడ్డి లారీలచేకాన్ని తనిఖీ చేయడానికి కొందరు కానిస్టేబుల్స్‌తోటి వర్క్‌షాపువద్ద మిట్టగోపున్న ... కాపోలు వుండినాడట. ఒకలారీ మనుషులనెక్కించుకొని దక్షిణంగా పోతుండగా నిలవమంటే నిలవలేదట. దాన్ని పట్టుకోడానికి, వెనక తీ రామయ్య అనే కానిస్టేబుల్‌ను ఎక్కించుకొని తన మోటార్ సైకిల్‌లో దానివెనకనే బయలుదేరాడట. ఆయనకుముందే వేకువ 3-45 కు బయలుదేరిన మద్రాసు బస్సు పోతుండినదట. ఆలారీ వాన్ని ఓవర్‌టేక్‌చేసి వెళ్లిపోయింది. హాస్పిటల్ దక్షిణపు గేటుసమీపం చేరిన తర్వాత సీతారామరెడ్డి బస్సును క్రాస్‌చేసి పోబోగా ఎదురుగా వస్తుండినలారీ అతనిని కొట్టివేసింది. మెదడుభాగాలు పోయి రోడ్డుకు తూర్పుగా దూరంగాపడిపోయాడు; అతని గొంతు తెగిపోయింది; అతను అప్పటికప్పుడే అక్కడికక్కడే మరణించాడు. మోటార్‌సైకిల్ వెనుకనుండిన కానిస్టేబుల్ రామయ్య స్వల్పగాయాలతో బయటపడినాడు; ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ ప్రమాదం వేకువ 4 గంటలప్పుడు జరిగిందట

సీతారామరెడ్డి మోటారుసైకిల్‌కు (ఎ. పి. ఎన్. 6139) ఏమాత్రం దెబ్బ తగులలేదు. అతను మోటార్‌సైకిల్‌కు

—కొరవ 7 వ పేజీలో

**షష్ట్యబ్దపూర్తి మహోత్సవ**

**ఆహ్వానము**

13-5-71 గురువారం పగలు 11-48 గం. పైన 12-30 గం. లోగా

పూజ్యులైన మా తండ్రి

**శ్రీ శెట్టి గోపాలకృష్ణారెడ్డిగారికి**

షష్టిపూర్తి మహోత్సవము లేగుంటపాడులో జరుప సంకల్పించుకొనినాము. తాము పాల్గొనప్రార్థన. విందు ఉదయం 11 గంటలకు.

**శెట్టి రామగోపాలరెడ్డి - రామచంద్రారెడ్డి,**

**దేవిరెడ్డి శ్రీకుమారమ్మ.**

స్వాగతాభిలాషులు: దేవిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి.

